www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 71 | హైదరాబాద్ | శుక్రవారం | 30-05-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## పెద్ద ప్యాకేజీ వస్తే భాజపా నేతలు భారాసతో కలిసిపోతారు..



**హైదరాబాద్ మే 26(సిద్దిపేట పవర్):**

భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ద రికార్డులో కవిత మాట్లాడింది నిజమేనన్నారు. ''పెద్ద ప్యాకేజీ వస్తే భాజపా నేతలు భారాసతో కలిసిపోతారు. భాజపా అభ్యర్థులు ఎక్కడి నుంచి పోటీ చేయాలో వాళ్లే డిసైడ్ చేస్తారు. గతంలోనూ ఇదే జరిగింది. అందుకే భాజపా నష్టపోయింది. ప్రతి ఎన్నికల్లోనూ మా నేతలు కుమ్మక్కయ్యారు. ఇతర పార్టీలతో మా నేతల కుమ్మక్కుతోనే పార్టీ నష్టపోయింది. రాష్ట్రంలో భాజపా ఎందుకు అధికారంలోకి రాలేదో ఆలోచించాలి. వాస్తవానికి ఎప్పుడో రావాల్సింది. ఇతర పార్టీల నేతలతో మా నేతల కుమ్మక్కు అందరికీ తెలుసు'' అని రాజాసింగ్ తెలిపారు.

# 'గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే.. యుద్ధాన్ని గెలుస్తాడు'

## మోడీలో అది కనిపించలేదు..



- ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొమ్మని మోడీకి చెప్పాం..
- ప్రపంచ పటంలోనే పాకిస్థాన్ కనపడ వద్దు.. తుడిచి పెట్టు అని మోడీకి చెప్పినం
- దేశ భద్రత విషయంలో రాజకీయాలు సరికావని రాహుల్ గాంధీ చెప్పారు
- పాకిస్థాన్ పై చర్యల విషయంలో రాహుల్ గాంధీ.. ఖర్గే మద్దతు తెలిపారు
- నాలుగు రోజుల దాడుల తరువాత ఎవరు ఎవరికి లోగిపోయారు తెలీదు
- జైహింద్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 29(సిద్దిపేట పవర్):**

2019 శాసనసభ ఎన్నికల్లో నాటి ప్రభుత్వం కుట్ర చేసి తనను కొడంగల్ లో ఓడిస్తే.. పద్నాలుగు రోజుల్లో ఎంపీగా గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి గుర్తు చేశారు.. ఎన్నికల్లో రక్తాన్ని చెమటగా మార్చారని.. కాబట్టే మీ ముందు ముఖ్యమంత్రిగా నిలబడ్డానన్నారు. తాజాగా బాచుపల్లిల వీఎన్ఆర్ కాలేజ్ నుంచి ప్రారంభమైన జై హింద్ ర్యాలీలో సీఎం ప్రసంగించారు.. ఖర్గే.. రాహుల్ గాంధీ.. ఆదేశాల మేరకు జై హింద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం.. రాహుల్ గాంధీ ప్రధానిగా ఉంటే పాకిస్థాన్ ను ఓడించేవారని చెప్పారు. ప్రపంచ పటంలోనే పాకిస్థాన్ కనపడద్దని.. తుడిచి పెట్టు అని మోడీకి చెప్పినట్లు వెల్లడించారు.. దేశ భద్రత విషయంలో రాజకీయాలు

మిగతా 2వ పేజీలో

## మిస్టర్ కేటీఆర్ నాతో పెట్టుకోవద్దు...

### విరుచుకుపడ్డ కవిత..

- కేటీఆర్‌పై విరుచుకుపడ్డ కవిత
- మీడియాతో ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్
- ట్విట్టర్‌కి మాత్రమే పరిమితం కావొద్దు
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనులు చేయండి



2

## పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు

- అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష..
- దేశంలో ఎక్కడ లేని విధంగా రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు..
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం



2

## కేటీఆర్ అసలు రంగు బయట పడింది

- బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం ముసుగు తొలిగిపోయింది
- బీజేపీ, బీఆర్ఎస్ ఏకమై దొంగ దెబ్బతీయడానికి ప్రయత్నాలు
- మేము మొదటి నుంచి చెబుతున్న మాట నిజమైంది..
- సీఎం ఈ విషయాన్ని ఎప్పటి నుంచో చెబుతున్నారు..
- కవిత వ్యాఖ్యలపైన కేటీఆర్ స్పందించాల్సిందే..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు



2

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు ఔట్..

### మరో కమిటీ ఇన్‌కొత్త నాటకం!

- ఎల్ అండ్ టీ లేఖతో సర్కారులో కుదుపుకమిటీ
- పేరిట సర్కారు సెకండాఫ్ రాజకీయ డ్రామా!
- ఎన్డీఎస్ఏ నివేదిక పేరిట ఏడాద్నిరపాటు డ్రామాలు
- నీటిని ఎత్తిపోయక పంటలను ఎండబెట్టిన సర్కారు
- తుది నివేదికతో చేతులు దులుపుకొన్న కేంద్ర సంస్థ
- అదో డొల్ల నివేదికని దిమ్మతిరిగేలా ఎల్అండ్‌టీ లేఖ
- ఏం చేయాల్నో.. ఎట్ల చేయాల్నో చెప్పాలని ప్రశ్న
- చేసేదిలేక పునరుద్ధరణకు సర్కారు నిపుణుల కమిటీ
- పునరుద్ధరణపై ఎన్డీఎస్ఏకే స్పష్టతలేదన్న నిపుణులు



5

## కొత్త పార్టీనా.. అంత సీన్ లేదు

- బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయం చేయదు
- పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచారు
- వీళ్లకు మరోసారి ఓటు వేయద్దని ప్రజలు డిసైడ్ అయ్యారు
- పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో అభివృద్ధి చెందుతుంది
- ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది
- రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యం
- మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ సభ్యుడు ఈటల వ్యాఖ్యలు

2



## రాష్ట్రంలో పార్టీ పరిస్థితేమిటి?.. సర్కారుపై ప్రజల అభిప్రాయమేంటి?..

# అధిష్ఠానం ఆరా

- క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నది?
- నేతలను ఆరా తీసిన నటరాజన్
- నియోజకవర్గాల వారీగా సమీక్షలు
- నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీటింగ్
- పరిస్థితులను చక్కదిద్దాలనే ఆలోచనలో హైదరాబాద్‌కు..
- మంత్రి పదవి కోసం నేడు ఢిల్లీకి మాదిగ ఎమ్మెల్యేల పయనం?



2

# మిస్టర్ కేటీఆర్ నాతో పెట్టుకోవద్దు...
# విరుచుకుపడ్డ కవిత..

- మీడియాతో ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్
- కేటీఆర్‌పై విరుచుకుపడ్డ కవిత
- ట్విట్టర్‌కి మాత్రమే పరిమితం కావొద్దు
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనులు చేయండి

**హైదరాబాద్ మే 29(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో ఉన్న కోవర్టులే తనను ఓడించారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ఇంటి ఆడ బిడ్డపైనే పేయిడ్ వార్తలు రాయిస్తున్నారు. లేఖ ఎవరు బయటపెట్టారో చెప్పమంటే నాపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో కేటీఆర్‌ను టార్గెట్ చేసి విమర్శలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి.. కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా? అని ప్రశ్నించారు. తనది బీఆర్ఎస్ పార్టీనే. కొత్త పార్టీలు ఎందుకు?. ఉన్న పార్టీని, కేసీఆర్‌ను కాపాడుకుంటే సరిపోతుంది. లీక్ వీరులను బయట పెట్టండి అంటే గ్రీక్ వీరులు నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.

ఎమ్మెల్సీ కవిత తాజాగా చిట్ చాట్‌లో మాట్లాడుతూ.. ఏది ఉన్నా నేను సూటిగానే మాట్లాడతాను. వెన్నుపోటు రాజకీయాలు చేయను. నేను కేసీఆర్ లాగే నేను ఏదైనా సూటిగానే మాట్లాడతాను. తిక్క తిక్కగానే ఉంటాను. పార్టీని నడిపించే సత్తా మీకు లేదు.. నాకు నీతులు చెబుతున్నారా?. వరంగల్ మీటింగ్ సక్సెస్ అయ్యిందని చెప్పుకుంటున్న వాళ్లను చూసి జనం నవ్వుకుంటున్నారు. ఏమైనా ఉంటే.. పార్టీ ఫోరమ్ లోపల మాట్లాడాలి అన్నారు. నేను బయటే మాట్లాడతాను. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ సోయితో పరిపాలన జరగట్లేదు అని అన్నారు. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదు.. ఏది ఉన్నా నేను ముక్కు సూటిగానే మాట్లాడతాను.

**ట్వీట్లకే పరిమితం అయితే ఎలా?..**

అంతర్గత విషయాలపై లేఖ రాస్తే ఎందుకు బయటపెట్టారు. నేను రాసిన లేఖను ఎవరు బయటపెట్టారు. బీఆర్ఎస్‌లో నాకు ఒకే నాయకుడు కేసీఆర్.. నాకు ఇంకెవరూ నాయకులు లేరు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని నేను అంగీరించను. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి.. కేవలం ట్వీట్లకే పరిమితం అయితే ఎలా?. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆయన చేసే కార్యచరణ చేయనివ్వండి. నాది బీఆర్ఎస్ పార్టీనే. కొత్త పార్టీలు ఎందుకు?. ఉన్న పార్టీని, కేసీఆర్‌ను కాపాడుకుంటే సరిపోతుంది. నేను కాంగ్రెస్‌తో 2013లోనే మాట్లాడాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు మాట్లాడలేదు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని సెటైర్లు వేశారు. బీజేపీ వాళ్లు కట్టిన ఆసుపత్రి ఓపెనింగ్‌కి వెళ్ళిన వాళ్ళు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని అన్నారు.

**నేను అసలే మంచి దాన్ని కాదు..**

డబ్బులు ఇచ్చి నాపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారు. నన్ను అరెస్ట్ చేసే సమయంలో కేసీఆర్ వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా అని అడిగితే కేసీఆర్ వద్దని చెప్పినట్టు తెలిపారు. పార్టీ చేయలేని పనులను జాగృతి తరపున నేను చేసి చూపించాను. కేసీఆర్ తప్ప ఇప్పుడు నన్ను విమర్శిస్తున్న వారు ఏం చేశారో చెప్పాలి. నేను ఎప్పుడూ పదవులు అడగలేదు. కేసీఆరే నాకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పార్టీ నడిపించే సత్తా లేదు.. నాకు నీతులు చెబుతున్నారా అని మండిపడ్డారు. నేను కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ కోసం పోరాటం చేశాను. నేను మంచి దాన్ని కాదు.. నాతో పెట్టుకోవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చారు.

**బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్..**

అలాగే, పార్టీ చేసే పనులు నేను సగం చేస్తున్నాను. అందుకే తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. కేసీఆర్‌కి కాళేశ్వరం నోటీసులు ఇస్తే.. పార్టీ పరంగా ఏం చేశారు?. తెలంగాణ తల్లి విగ్రహం మారిస్తే.. ఈ బీఆర్ఎస్ పార్టీ ఏం చేసింది?. అదానీ టీ షర్ట్స్ వేసుకొని హంగామా చేసి వదిలేశారు. పార్టీ కోసం కేసీఆర్‌కు వంద లేఖలైనా రాస్తాను. నేను 25ఏళ్ల నుంచి కేసీఆర్‌కు లేఖలు రాస్తున్నాను. ప్రతీసారి లేఖలు చూడగానే కేసీఆర్ వాటిని చించేస్తారు.. కానీ, ఈసారి ఏమైందో లేఖ బయటకు వచ్చింది. అలాంటి లేఖను ఎందుకు బయట పెట్టారు. నేను జైలులో ఉన్న సమయంలో బీఆర్ఎస్‌ను బీజేపీలో కలపాలనే ప్రతిపాదన వచ్చింది. కానీ, నేను బీజేపీలో కలపవద్దని చెప్పాను. వందకు 101 శాతం బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్రయత్నం జరుగుతోంది. నేను పార్టీలో ఉంటే బీఆర్ఎస్.. బీజేపీలో కలిసే అవకాశం ఉండదు. నేను ఉంటే అది కుదరని పని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారు. నేను కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాను. ఇవాళ తెలంగాణ వ్యతిరేకులు పనిచేస్తున్నారు. అది అడ్డుకునే ప్రయత్నం పార్టీ చేయట్లేదు. కేసీఆర్‌ను ఎప్పుడు కలిసేది ఇప్పుడు చెప్పలేను.. డెడ్‌లైన్ అంటూ ఏమీ లేదు' అని చెప్పుకొచ్చారు.

# కేటీఆర్ అసలు రంగు బయట పడింది

- బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం ముసుగు తొలిగిపోయింది
- బీజేపీ, బీఆర్ఎస్ ఏకమై దొంగ దెబ్బతీయడానికి ప్రయత్నాలు
- మేము మొదటి నుంచి చెబుతున్న మాట నిజమైంది..
- సీఎం ఈ విషయాన్ని ఎప్పటి నుంచో చెబుతున్నారు..
- కవిత వ్యాఖ్యలపైన కేటీఆర్ స్పందించాల్సిందే..
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 29(సిద్దిపేట పవర్):**

కేటీఆర్ అసలు రంగు బయటపడిందని.. కేటీఆర్ ట్విట్టర్ లో కాదు.. జనాల్లోకి రా అని కవిత కూడా చెప్పిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. కుటుంబంలో ఉన్న సవాళ్లకు సమాధానం చెప్పుకోలేని కేటీఆర్.. ప్రజలకు ఏం చేస్తాడు? అని ఎద్దేవా చేశారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై స్పందించిన ఆయన.. కవిత కామెంట్స్ తో కేసీఆర్ అసలు రంగు బయటపడిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం ముసుగు తొలిగిపోయిందని తెలిపారు.

"బీజేపీ, బీఆర్ఎస్ ఏకమై దొంగ దెబ్బతీయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని మొదటి నుంచి చెబుతున్న మాట నిజమైంది.. మా ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ఎప్పటి నుంచో చెబుతున్నారు.. కవిత వ్యాఖ్యలపైన కేటీఆర్ స్పందించాల్సిందే.. కుటుంబాన్ని చక్కదిద్దుకోలేని కేటీఆర్ ఇంకేదో మాట్లాడుతున్నాడు.. బీజేపీ తో డీల్ పైన బీఆర్ఎస్ పార్టీ తన కార్యకర్తలకు సమాధానం చెప్పాలి.. రెండు పార్టీలు లోపాయికారీ ఒప్పందం చేసుకున్నప్పటికి తెలంగాణ ప్రజలు మా వైపు స్పష్టమైన తీర్పు ఇచ్చారు.. పార్టీ పేరు మార్చుకున్నప్పుడే తెలంగాణ ప్రజలతో పేగు బంధం తెగిపోయింది. కవిత ప్రశ్నలకు కేసీఆర్, కేటీఆర్ సమాధానం ఎందుకు చెప్పడం లేదు.?" అని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

# సంస్థాన్ నారాయణపురం లో ప్రపంచ 11వ యోగ దినోత్సవ కార్యక్రమం

**నారాయణపురం,మే 29(సిద్దిపేట పవర్):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 11వ ప్రపంచ యోగ దినోత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అవగాహన కార్యక్రమం లో భాగంగా స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగ సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ యోగ సమావేశం కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నారాయణపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆవుట కవిత పాల్గొని యోగా సమావేశ కార్యక్రమాన్ని యోగ ఇన్స్పెక్టర్లు సిలివేరి సైదులు సరిత ఆర్కే నాయుడు తో కలసి నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో యోగ యొక్క ప్రాముఖ్యతను ఉపయోగాలను అక్కడ ఉన్నటువంటి చిన్నారులకు వివరించడం జరిగినది. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని ఉదయం యోగ ఆసనాలు మరియు ప్రాణాయామాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చక్కటి శరీర ఆకృతిని సంపాదించుకోవాలని మానసిక ప్రశాంతతను ఒత్తిడిను యోగాతోటి జయించవచ్చని నిరూపితమైందని ప్రతి ఒక్కరూ యోగ ఉపయోగించుకోవాలని వారు మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ వైద్యశాల డిస్పెన్సరీ నారాయణపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆవుట కవిత,యోగ ఇన్స్పెక్టర్లు సిలువేరు సైదులు సరిత ఆర్కే నాయుడు ఆశా వర్కర్లు పారిజాత సుమలత క్రాఫ్ట్ టీచర్ శివరంజని శ్రావణ్ గణేష్ మురళి సిబ్బంది విద్యార్థులు




# 'గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే.. యుద్ధాన్ని గెలుస్తాడు'
# మోడీలో అది కనిపించలేదు..



మొదటిపేజీ తరువాయి

సరికావని రాహుల్ గాంధీ చెప్పారన్నారు..పాకిస్థాన్‌పై చర్యల విషయంలో అఖిలపక్షం పిలిస్తే..రాహుల్ గాంధీ..ఖర్గే దానికి సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తు చేశారు. నాలుగు రోజుల దాడుల తరువాత ఎవరు ఎవరికి లొంగిపోయారు తెలీదన్నారు..

ట్రంప్ మధ్యలో వచ్చి యుద్ధం ఆపిన అంటూ చెప్పారని.. కాల్పులు ఆపినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలవలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు..నాకయత్వం అంటే ఆషామాషీ కాదని.. యుద్ధం అంటే ధైర్యం ఉండాలన్నారు. నాటి ప్రధాని ఇందిరమ్మను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకున్నారన్నారు. నాడు ఇందిరాగాంధీ చైనాను సరిహద్దుల వరకు తరిమి కొట్టి.. బాగా బుద్ధి చెప్పారన్నారు. పాకిస్థాన్ ఇండియా యుద్ధం చేస్తుంటే అమెరికా మనల్ని భయపడితే..వాళ్ళని ఎదిరించారని తెలిపారు.పాకిస్థాన్‌కు అమెరికా సపోర్ట్ చేస్తా అంటే నువ్వు కూడా వాళ్ళతో పాటు యుద్ధానికి రానీ సంగతి తెలుస్తా అని ఇందిరా గాంధీ చెప్పారని.. పాకిస్థాన్‌ను ఎలా ఓడించాలి అనే ఆలోచన లేకపోతే ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొమ్మని మోడీకి సూచించామన్నారు.

"మొట్టమొదటగా తిరంగా ర్యాలీ తీసి సైనికులకు కేంద్రానికి అండగా ఉన్నాం..పాకిస్థానోడు మన వాళ్ళని చంపితే బీజేపీ నాయకులు గాడిద పళ్లు తోముతున్నారా.? రాష్ట్రాలను తిరుగుకుంటూ రాహుల్ గాంధీని తిడుతున్నారు మోడీ.. ఎందుకు తిడుతున్నాడో ఆయనకు అయిన తెలుసా.! చైనా పాకిస్థాన్‌లను బయటపెట్టిన కాంగ్రెస్ పార్టీని మోడీ విమర్శిస్తున్నారు. అసలు బీజేపీ తిరంగ ర్యాలీని ఎందుకు తీస్తుంది. దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం ఎంత వరకు కరెక్ట్? గొప్పల కోసమే తప్పా పాకిస్థాన్ తో యుద్ధం చేసే పని.. శక్తి బీజేపీ వాళ్ళకి లేదు.. ట్రంప్ కు మోడీ భయపడ్డాడు కాబట్టే యుద్ధం ఆపారు. పాకిస్థాన్ తో జరిగిన దాడుల్లో



ఎన్ని రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయో చెప్పండి.? ఎందుకు రాఫెల్ యుద్ధం విమానాలు కూలిపోయాయో చెప్పమంటే.. ఎందుకు చెప్పడం లేదు. జైహిందూ యాత్ర రాజకీయాల కోసం కాదు.. పార్టీ కోసం కాదు.. దేశం కోసం.. ఓ తలకుమాసినోడు కాంగ్రెస్ ఏం చేసింది అంటాడు.. కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇళ్లు లేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే రాహుల్ గాంధీ ఒక్కరే.. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం.. రాహుల్ గాంధీ ప్రధానిగా ఉంటే పాకిస్థాన్ ను ఓడించేవాడు.. అపరకాళీ ఇందిరా గాంధీ మనవడు రాహుల్ గాంధీని దేశానికి ప్రధానిని చేయడమే మన లక్ష్యం.." అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# కొత్త పార్టీనా.. అంత సీన్ లేదు

- బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయం చేయదు
- పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచారు
- వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారు
- పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో అభివృద్ధి చెందుతుంది
- ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది
- రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యం
- మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ సభ్యుడు ఈటల వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే 29(సిద్దిపేట పవర్):**

ఇవాళ ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు.

బీజేపీ ప్రజాస్వామిక పార్టీ, స్ట్రైట్ ఫైట్ తప్పా స్ట్రీట్ ఫైట్ ఉండదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయం చేయదని వెల్లడించారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలలోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు..గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బీజేపీ పార్లమెంట్ సభ్యుడిగా వెళ్తానని, గతంలో మంత్రిగా బాధ్యతగల వ్యక్తిగా విచారణకు వెళ్తానన్నారు. న్యాయం, చట్టాన్ని గౌరవించే పార్టీ బీజేపీ అని పునరుద్ఘాటించారు.

# పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు

- అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష..
- దేశంలో ఎక్కడ లేని విధంగా రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు..
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్ మే 29(సిద్దిపేట పవర్):**

అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్ కి వేశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు.

అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టుగానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్‌గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.



# రాష్ట్రంలో పార్టీ పరిస్థితేమిటి?.. సర్కారుపై ప్రజల అభిప్రాయమేంటి?..
# అధిష్ఠానం ఆరా

- క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నది?
- నేతలను ఆరా తీసిన నటరాజన్
- నియోజకవర్గాల వారీగా సమీక్షలు
- నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీటింగ్
- పరిస్థితులను చక్కదిద్దాలనే ఆలోచనలో హైదరాబాద్‌కు..
- మంత్రి పదవి కోసం నేడు ఢిల్లీకి మాదిగ ఎమ్మెల్యేల పయనం?

**హైదరాబాద్ మే 29(సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పరిస్థితిపై ఆ పార్టీ అధిష్ఠానం ఓ అంచనాకు వచ్చినట్టున్నది. రోజు రోజుకు పరిస్థితి 'చేయి'దాటిపోతుండటంతో రాహుల్‌గాంధీ నమ్మినబంటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్జ మీనాక్షి నటరాజన్‌ను అధిష్ఠానం రంగంలోకి దించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన మరుసటి రోజే ఆమె హుటాహుటిన హైదరాబాద్‌లో వాలిపోయారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం, అదే సమయంలో మహేశ్‌కుమార్‌గౌడ్ కుటుంబసభ్యులకు కూడా ప్రత్యేకంగా సమయం ఇవ్వడంతో రాహుల్‌గాంధీకి, రేవంత్‌రెడ్డికి మధ్య పొసగడం లేదనే అభిప్రాయాలు మరింత బలపడ్డాయి. మంత్రి పదవులు, పీసీసీ కార్యవర్గ పదవుల పంపకంపై ఈ ఇద్దరి మధ్య భిన్నాభిప్రాయాలున్నట్టు తెలిసింది. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి మూడు రోజులపాటు ఢిల్లీలో ఉన్నప్పటికీ రాహుల్‌గాంధీని కలవకుండానే హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ పరిణామాలు రాష్ట్రంలో ఏమైనా ప్రభావం చూపుతాయనే భావనో, లేక పరిస్థితులు చక్కదిద్దాలనే ఆలోచనో తెలియదు కానీ, మీనాక్షి నటరాజన్ ఆగమేఘాలపై హైదరాబాద్‌కు చేరుకున్నారు.

**సమన్వయం ఎలా ఉన్నది?**

బుధవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న మీనాక్షి నటరాజన్.. హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్లమెంట్ నియోజకవర్గాలవారీగా సమీక్ష నిర్వహించారు. తొలిరోజు ఆదిలాబాద్, పెద్దపల్లి నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమె ఆరా తీసినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏవిధంగా ఉన్నది? ప్రభుత్వం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? క్షేత్రస్థాయిలో పార్టీలో, ప్రభుత్వంలో ఎలాంటి పరిణామాలు జరుగుతున్నాయి? స్థానికంగా ఏమైనా సమస్యలున్నాయా? నియోజకవర్గ నేతల మధ్య సమన్వయం ఏవిధంగా ఉన్నది? అనే అంశాలపై ఆమె ఆరా తీసినట్టు తెలిసింది. సమస్యలు ఏమీలేవన్న వారితో రెండు మూడు నిమిషాల్లోనే భేటీ ముగించగా, సమస్యలు ఉన్నాయని చెప్పినవారితో ఎక్కువ సమయం మాట్లాడినట్టు తెలిసింది. సమస్య ఏమిటి? ఎవరెవరి మధ్య ఉన్నది? దానికి పరిష్కారం ఏమిటి? అనే అంశాలపై అడిగి తెలుసుకున్నట్టు సమాచారం.

**పదవుల పంపకంపై కసరత్తు**

ఢిల్లీలో జరిగిన చర్చల్లో మంత్రి పదవులు, పీసీసీ కార్యవర్గ పదవుల పంపకం దాదాపు కొలిక్కి వచ్చినట్టేనని భావిస్తున్నారు. ఈ నెల 30న మరోసారి జరిగే భేటీలో పదవులు ఖరారయ్యే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలు, కీలక నేతల అభిప్రాయాలను కూడా మీనాక్షి నటరాజన్ సేకరించినట్టు తెలిసింది. తన వద్దకు వచ్చిన వారందరినీ 'మీకు ఏ పదవి కావాలి? మీకు ఏం సమస్యలున్నాయి? అని అడిగినట్టు సమాచారం. దీనికి కొందరు ఏదైనా పర్వాలేదని చెప్పగా, మరికొందరు ఎమ్మెల్యేలు మాత్రం తమకు ఫలానా పదవి కావాలని కోరినట్టు తెలిసింది. ఈ అభిప్రాయ సేకరణ ద్వారా పదవుల తుది జాబితాను రూపొందిస్తారనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతున్నది.నిబంధనలకు విరుద్ధంగా మీనాక్షి సమావేశం హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలతో మీనాక్షి నటరాజన్ సమావేశం నిర్వహించడం వివాదాస్పదమైంది.

పార్టీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏవిధంగా నిర్వహిస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలు, మీటింగ్‌లు క్వార్టర్స్‌లో నిర్వహించొద్దని అసెంబ్లీ సెక్రటేరియట్ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉండటమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే 2024 జూలై 5న అసెంబ్లీ సెక్రటేరియట్ నుంచి ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. 'ఈ క్వార్టర్స్ కేవలం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల కోసం కేటాయించినవి. ఇందులో వారికి సంబంధించిన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కాబట్టి, వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు క్వార్టర్స్‌లో పార్టీ కార్యక్రమాలు, ప్రచారాలు, ప్రెస్‌మీట్లు వంటివి నిషేధిస్తున్నాం' అని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. అయినప్పటికీ, సొంత ప్రభుత్వంలో వచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ మీనాక్షి నటరాజన్ దర్జాగా క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించడం గమనార్హం.

**నేడు ఢిల్లీకి మాదిగ ఎమ్మెల్యేలు!**

తమకు మంత్రి పదవి ఇవ్వాలనే డిమాండ్‌పై కాంగ్రెస్ పార్టీకి చెందిన మాదిగ ఎమ్మెల్యేలు పట్టువీడటం లేదు. ఈక్రమంలోనే గురువారం ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఖర్గే అపాయింట్‌మెంట్ లభించిన వెంటనే ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు ఒక పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ప్రస్తుతం మంత్రివర్గంలో ఉన్న దామోదర రాజనర్సింహ అసలైన మాదిగ కాదనే వాదనను వినిపిస్తున్నారు. మాదిగ ఎమ్మెల్యేలు మందుల సామేలు, లక్ష్మణ్, లక్ష్మీకాంతరావు, సత్యనారాయణ, వేముల వీరేశం బుధవారం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో జరిగిన భేటీలో పలు విషయాలపై ప్రస్తావించినట్టు సమాచారం.



సిద్దిపేట పవర్
తెలుగు దినపత్రిక
29.05.2025
గురువారం | హైదరాబాద్



## మృతుని కుటుంబానికి పల్లా పరామర్శ

**చేర్యాల, మే 29 (సిద్దిపేట పవర్)**

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త, మాజీ వార్డ్ మెంబెర్ బొడ్డు వీరేష్ గురువారం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకొని పార్థివా దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే తో చేర్యాల పట్టణ బి.ఆర్.ఎస్. నాయకులు పాల్గొన్నారు..



## వార్డులో మంచినీటి కోరుత ఉండకూడదు

**బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ మే 29** దుబ్బాక మునిసిపల్ పరిధిలోని చెల్లాపూర్ రెండవ వార్డులోని నాయిబ్రాహ్మణ కాలనీ వద్ద మరియు రేణుక ఎల్లమ్మ కాలనీ వద్ద మంచి నీటి కొరత ఉన్నది అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి చెప్పగానే వెంటనే దుబ్బాక మునిసిపల్ కమిషనర్ చెప్పగానే నేడు బోరు బండి ద్వారా బోరు వేయడన్ని స్థానిక నాయకులు కొబ్బరి కాయ కొట్టి ప్రారభిచారు. ఈ కార్యక్రమం ఏ ఇ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,వార్డు ప్రజలు మరియు నాయకులు వార్డు అధ్యక్షుడు దుబ్బాక రవి,ఉప అధ్యక్షులు సాల్కం బాలకిషన్,కిష్టయ్య,మద్దికుంట రాజు,దుర్గయ్య, పర్శరాములు, అశోక్, బాబు, ప్రశాంత్ ,అమ్మనా నర్సింహా రెడ్డి, దుర్వస కిరణ్, భాస్కర్, దాసు, సోమేశ్వరం, బాలయ్య, మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మేధావి కి పద్మశ్రీ ఇవ్వడం గర్వించదగ్గ విషయం

**బి.ఆర్.ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు, MRPS మండల అధికార ప్రతినిధి బంగారిగల్ల కిరణ్**

**చేర్యాల, మే 29 (సిద్దిపేట పవర్)** మంద కృష్ణమాదిగ ను పద్మశ్రీ తోసత్కరించడం హర్షించదగ్గ విషయం అని కిరణ్ తెలిపారు..ఈ సందర్భంగా చేర్యాల లో ఏర్పాటు చేసిన సమావేశం లో కిరణ్ మాట్లాడుతూ మాదిగలకు వర్గీకరణ సాధించి, మాదిగ జాతి అభ్యున్నతి కొరకు గత 33 సంవత్సరాలుగా కృషి చేసి, ఇప్పటికీ అదే పోరాట స్పూర్తి తో పని చేస్తున్న మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ రావడం, అది రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవడం మన సామాజిక వర్గం మొత్తం గర్వించదగ్గ విషయం అని కొనియాడారు..ఇప్పటికీ అయిన మన సామాజిక వర్గానికి చెందిన వర్గీకరణ ఫలాలు మనం అందరం అందిపుచ్చుకోవాలి అని ఈ సందర్భంగా కిరణ్ గుర్తు చేశారు..



## గజ్వేల్ ఏసిపి నర్సింలును సార్ ను కలిసిన ఆర్యవైశ్య నాయకులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ పట్టణం గజ్వేల్ ఎసిపి గా ఇటీవల బాధ్యత చేపట్టిన ఎసిపి కే.నర్సింహులు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన గజ్వేల్ ఆర్య వైశ్య నాయకులు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు తోట బిక్షపతి ఆదిమూలం నారాయణ అంతునూరి శివకుమార్ గుడాల శేఖర్ తదితరులు ఉన్నారు.




# వరి సాగులో తెలంగాణ నంబర్ వన్..

- అత్యంత పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోలు.
- ఎప్పటికప్పుడు రైతులకు డబ్బుల చెల్లింపులు..
- అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం..
- అనర్హులకు అందిస్తే అధికారులపై చర్యలు తప్పవు..
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సిద్దిపేట బ్యూరో:**

భారతదేశ చరిత్రలోనే వరి సాగులో తెలంగాణ నంబర్ వన్ అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో వరి ధాన్యం కొనుగోలు,ఇందిరమ్మ ఇండ్లు , భూ భారతి,వానాకాలం పంట సన్నద్ధత పై మంత్రులు పొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సిరిసిల్ల ,కరీంనగర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.అత్యంత పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు ఎప్పటికప్పుడు రైతులకు డబ్బుల చెల్లింపులు చేస్తున్నారు అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం అన్నారు.అనర్హులకు అందిస్తే అధికారులపై చర్యలు తప్పవు అన్నారు . కరీంనగర్ ఉమ్మడి జిల్లా సర్వతముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారుఆధునిక పద్ధతుల ద్వారా మేజర్ ప్రాజెక్టు ల డి సిల్టేషన్ ప్రక్రియ అన్నారుపెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం అన్నారు . 60 లక్షల ఎకరాలలో 130 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని చెప్పారు. గతం కంటే నాలుగు రెట్లు అధికంగా రైతులకు ధాన్యం డబ్బులు వస్తున్నాయని తెలిపారు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పండని విధంగా అత్యధికంగా దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్ వన్ గా నిలిచిందని చెప్పారు కాలేశ్వరం సుందిళ్ల అన్నారం మేడిగడ్డ బ్యారేజీ లో నుంచి చుక్క నీరు రాకున్నా అధికారుల సహకారం ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల అత్యధికంగా వరి సాగైందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ఎస్సారెస్పీ నీటి విడుదల ప్రణాళికలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం సిల్ట్ కారణంగా తగ్గిందని, రాష్ట్ర ప్రభుత్వం పాలసీ ప్రకారం ఎస్సారెస్పీ రిజర్వాయర్ పూడికతీత, డీ సిల్టేషన్ ఆధునిక పద్ధతుల్లో పూర్తి చేసి పూర్వపు సామర్థ్యం తీసుకొని వస్తామని అన్నారు. అదేవిధంగా కడెం ప్రాజెక్టు తో పాటు ఇతర ప్రాజెక్టుల్లో సిల్ట్ తొలగించేందుకు అత్యాధునిక పద్ధతులను వినియోగిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలువలు, తూములు, ఓటి మరమ్మత్తు పనులు ఓ & పి క్రింద పూర్తి చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించి సాగునీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ప్రతిపాదన రూపొందించాలని వాటికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇందుకు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సాకారంతో ముందుకు వెళ్తానని ప్రకటించారు.

28 మే నాటికి యాసంగి పంట కొనుగోలు కోసం రైతులకు రాష్ట్రంలో దాదాపు 13 వేల కోట్లు చెల్లించామని, గత ప్రభుత్వ హయాంలో ఇదే సమయం 2023 సంవత్సరానికి 3 వేల 500కోట్లు మాత్రమే చెల్లించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతులకు మనం 2 వేల 782 కోట్ల చెల్లిస్తే 2023 లో 538 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు.ప్రజా ప్రభుత్వం 28 మే నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే , 2023 లో 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కోనుగోలు చేసిందని పేర్కొన్నారు.

సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బండ్ల వాగు ఎత్తిపోతల పథకాన్ని వారం రోజులలో ప్రారంభిస్తామని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. నీరు అందుబాటులో ఉండి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు.

యాసంగి సీజన్ లో తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున ధాన్యం సాగు జరగలేదన్నారు. దేశంలో వరి పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రాజెక్టులలో ఉన్న నీళ్లు సమర్ధవంతంగా వినియోగించడం వల్ల పెద్ద ఎత్తున పంటలు పండాయన్నారు. సాగునీటిని పొదుపు క్రమంగా వాడటం వల్లే పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు.

యాసంగి పంట సన్న రకాల వడ్లను బాయిల్డ్ రైస్ గా మార్చేందుకు ప్రభుత్వం రైస్ మిల్లుల్లో ప్రతిపాదనలు ఆమోదిస్తుందని అన్నారు. ఈ ప్రణాళిక




అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోను చర్చిస్తామని తెలిపారు. నీటి పారుదల శాఖ పరిధిలో 1100 ఇంజనీర్లు, 1800 మంది లష్కర్లను నియమించామని అన్నారు. సాగునీటిపారుదల శాఖను పూర్తిగా రక్షణ చేశామని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి శాఖను సమగ్రంగా ప్రక్షాళన చేశామని స్పష్టం చేశారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు అటవీ అనుమతులు వచ్చేలా జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అందుకోసం అవసరమైన ఉన్నతాధికారులతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తమ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందని పేర్కొన్నారు.

నారాయణపురం రిజర్వాయర్, కొండగట్టు ఎత్తిపోతల పథకం,, కలికోట సూరమ్మ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో రాజకీయాలు ఉండవని మంత్రి తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల్లో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి చెప్పారు. రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కలెక్టర్లు మరో వారం రోజులపాటు కొనుగోలు పట్ల ప్రత్యేక శ్రద్ధ కొనసాగించాలని , జిల్లాలో అవసరమైన మేర ధాన్యం రవాణా కోసం వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా లారీలు కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలులో జాప్యం జరగవద్దని లారీల కొరత ఉన్నచోట ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వెంటవెంటనే మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. భారతదేశంలో మొదటి సారిగా రాష్ట్రంలోనే 84% జనాభాకు ఉచితంగా ఆరు కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే విప్లవాత్మకమైన పథకమని సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా వల్ల రేషన్ అక్రమాలు గణనీయంగా తగ్గిపోతాయని, ప్రజలకు 100% ఆహార భద్రత లభిస్తుందని అన్నారు. భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం అమలు కావడంలేదని మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు అంశంలో జ్యుడీషియల్ కమిషన్ కు నాయకులు సహకరించాలని మంత్రి కోరారు. జ్యూడిషియల్ కమిషన్ నివేదిక ప్రకారం తప్పని సరిగా చర్యలు ఉంటాయని అన్నారు. మీడియా మిత్రులకు ఎస్సారెస్పీ దగ్గర అందుబాటులో ఉన్న భూములు పంపిణీకి ఉన్న సమస్యలు పరిష్కరించి త్వరలోనే ఇంటి పట్టాలు కేటాయిస్తామని అన్నారు. కరీంనగర్ మీడియా మిత్రులు ఇండ్ల పట్టాల పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలోనే పట్టాలు అందించే కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాలన దక్షత కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పంట మన తెలంగాణ రాష్ట్రంలో సాగు జరిగిందని, అదే స్థాయిలో భారీ ఎత్తున కొనుగోలు కూడా చేశామని అన్నారు. ఎన్.డి.ఎస్.ఏ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం క్రింద 51 కోట్లు విడుదల చేశామని అన్నారు. తడిసిన ధాన్యం కూడా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. అకాల వర్షాలతో రైతుల నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. భూ భారతి చట్టంతో పట్టాదారులకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పట్టాదారులను భయభ్రాంతులకు గురి చేసి గతంలో పేరు మారిన పట్టాలు సైతం అసలైన అర్హులకు చేరాలని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు సర్వే నెంబర్, యాజమాన్యం, విస్తరణ, బౌండరి వివరాలు ఉండేలా అందిస్తామని అన్నారు.అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని, పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని అన్నారు.

## సిద్దిపేట జిల్లాలో దారుణం





**దుబ్బాకసిద్దిపేట పవర్ న్యూస్ మే 29** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి అల్వాల్ లో దారుణంజరిగింది. అల్వాల గ్రామానికి చెందిన బీరా కనకయ్య కుమారుడు (5 )ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు. పొలంలో పని చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ రోటివేటర్ లో పడి నుజ్జు నుజ్జు అయ్యాడు. ఈ ఘటనలో బాలుడి ముఖం శరీరం భాగాలు కాలు తెగిపోయాయి. విగత జీవిగా పడి ఉన్న తమ కొడుకుని చూసిన తల్లిదండ్రులు వీడని కన్నీళ్లు పెట్టారు

## చెరువులోకి నీటిని విడుదల ఆనందంలో అన్నదాతలు.

**ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసినం సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**

**సిద్దిపేట రూరల్**

సిద్దిపేట రూరల్ మండలం ,రాఘవపూర్ గ్రామం లో దాదాపు గా కొన్ని యేండ్ల కల నెరవేరింది రఘవాపూర్ గ్రామానికి చెందినా 500 మంది కి పైగా రైతులు కల నెరవేరింది,రఘవపూర్ పెద్ద చెరువు నుండి ,బండల కుంట కు నీళ్ళను,బండల కుంటలో పెద్ద చెరువు నుండి నింపడం జరిగింది దీనితో కొన్ని యేండ్ల కల నెరవేరింది,ఈ కార్యక్రమం లో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పూజల హరి కృష్ణ రఘూవాపూర్ చెందిన రైతుల ను ఉద్దేశించి బండల కుంట ను నీటిని నింపడం ద్వారా ప్రతి ఒక్క రైతు పంటలు బాగా పండి అందరు బాగుండాలని కోరడం జరిగింది , ఈ కార్యక్రమంలో గారిపల్లి రాములు, అంజి రెడ్డి, పిట్ల వెంకటి, సంయిద్దీన్,కోదాది రమేశ్,మహిపాల్ రెడ్డి,గార్య రఘుపతి ,దుర్గం ఎల్లయ్య, రాఘవాపూర్,బాచ్చాయిపల్లి, పెద్ద లింగ రెడ్డి పల్లి ,సితరంపల్లి,చింతమండక,కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పల్గొండం జరిగింది





## సబ్బండ వర్గాల జననేతకు స్వాగతం పలుకుదాం

- మే 31న ఛలో వరంగల్ విజయవంతం చేద్దాం
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోసాన్ పల్లి రాజు పిలుపు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణమాదిగ పద్మశ్రీ అవార్డు అందుకొని మే 31న వరంగల్ కు విచ్చేయుచున్న సందర్భంగా కృష్ణ మాదిగకి ఘనంగా స్వాగతం పలకడానికి జగదేవపూర్ మండలంలో ఉన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జగదేవపూర్ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జగదేవపూర్ మండల అధ్యక్షుడు పోసాన్ పల్లి రాజు పిలుపు నిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణమాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి 30 సంవత్సరాల కాలంలో మాదిగల వెనుకబాటుతనం పైన అణిచివేత పైన ఎన్నో పోరాటాలు చేసి మాదిగల యొక్క ఆత్మ గౌరవాన్ని దేశం మొత్తం గర్వించే విధంగా ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఈ 30 ఏళ్ల కాలంలో మాదిగల అభ్యున్నతికే కాకుండా సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సమస్యల పైన సంక్షేమ పథకాలపై ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం సాధించడంలోనూ వృద్ధాప్య పింఛన్లను పెంచడంలోను ఉద్యోగుల ప్రమోషన్లలోను ఎన్నో మిలిటెంట్ పోరాటాలు చేసి విజయాలు సాధించాలని అన్నారు. కృష్ణ మాదిగ ఈ 30 ఏళ్ల కాలంలో దళితుల పక్షాన సమాజంలో సమస్యల పైన చేసిన పోరాటాల ఫలితమే ఈరోజు పద్మశ్రీ అవార్డు అందుకున్నారని అన్నారు.ఈ పద్మ శ్రీ అవార్డు యావత్ దళిత జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణమాదిగ పద్మశ్రీ అవార్డు అందుకొని ఘనంగా స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున రావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి పైస స్వామి, గ్యార రతన్ పీర్లపల్లి గ్రామ అధ్యక్షులు అభి నర్సిలు పీర్లపల్లి గ్రామ ఉ ఉపాధ్యక్షులు ఎర్ర సాయిలు, లింగంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన న్యాయవాది

**సిద్దిపేట అర్బన్:** అత్యవసర పరిస్థితిలో ఉన్న వారికి న్యాయవాది రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. ఒకరికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా సిద్దిపేట బార్ అసోసియేషన్ సభ్యుడు ఎర్ర సాగర్ రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు.





## యాదవ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎంపీ చామల

**చేర్యాల, మే 29 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన యాదవ సంఘ భవనాన్ని గురువారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమములో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, అకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు అందే నాని,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు అనుముల రాజశేఖర్ రెడ్డి, ఆకునూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉడుత బాలరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెలుగల రఘువీర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్, సందబోయిన వెంకటేష్, శిగుళ్ల బిరయ్య, కొమురయ్య, అనంతరం కుర్మ సంఘం నాయకులు నూతనంగా నిర్మిస్తున్న కురుమ భవనాన్ని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కురుమ, యాదవ సంఘం నాయకులు చామల్ కిరణ్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య, ప్రశాంత్ రెడ్డిలను ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## యువత స్వయం ఉపాధి రాణించాలి



**సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** :జగదేవపూర్ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజాక్ ఏర్పాటు చేసిన క్వాలిటీ బేకరీ షాప్ ను మండల మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదానంతరం షాప్ యజమాని సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి రంగాల వైపు దృష్టి సారించాలని అన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు బి అర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య మండల యూత్ వైస్ ప్రసిడెంట్ దండే భాస్కర్ మచ్చ గణేష్ కొంపల్లి మహేష్ ఎండీ మునీర్ బాలకృష్ణ బుద్ధ సత్యం శ్రీనివాస్ రెడ్డి యూసుఫ్ హాజి మజీద్ బాబు భాయ్ రజాక్ ముని బాయ్ సుబ్రహ్మణ్యం జాకీర్య సోహెబ్ వల్లాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి గజ్వేల్ నూతన పట్టణ కమిటీ నియామకం

**గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్..**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే 29** భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ నూతన కమిటీని బిజెపి రాష్ట్ర శాఖ, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు మరియు సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ గార్ల ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణ కమిటీ ని నియమించినట్లు గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ గారు తెలిపారు.ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని నియమనిబంధనలు పాటించాలని రాబోయే స్థానిక గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచి మున్సిపల్ పై బిజెపి జెండా ఎగిరే విధంగా ప్రతీ కార్యకర్త, ప్రతీ పదాధికారి పనిచేయాలని క్రమశిక్షణతో పార్టీకి చేయాలని కమిటీ సభ్యుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా గజ్వేల్ కు చెందిన మైస విజయ్, ప్రజ్ఞాపూర్ కు చెందిన వడ్డేపల్లి ప్రసాద్, గజ్వేల్ కు చెందిన మహిళ నాయకురాలు చిన్నోజి నీరజ, సంగుపల్లి కి చెందిన సంగెం కరుణాకర్, బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలుగా గజ్వేల్ కు చెందిన నాయని సందీప్ కుమార్, ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ చెందిన మాద్గురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ పట్టణ బిజెపి కార్యదర్శిలుగా గజ్వేల్ కు చెందిన కొన్నే రాజశేఖర్ రెడ్డి, ప్రజ్ఞాపూర్ కు చెందిన తలారి రాజు ముదిరాజ్, గజ్వేల్ కు చెందిన చిక్కుడు ప్రసాద్, క్యాసారం కు చెందిన పంజాల శివ కుమార్ గౌడ్, గజ్వేల్ పట్టణ కోశాధికారిగా ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములగట్టుకు చెందిన లింగంపల్లి హరికుమార్ మరియు బిజెపి గజ్వేల్ పట్టణ కార్యవర్గ సభ్యులుగా కదుల్లా దేవేందర్, మార్కంటి పోచయ్య, సంగెపు పరుశరాములు, పుర నర్సింలు గౌడ్, నాగులపల్లి పవన్ కుమార్, ద్దుద్దేడ గణేష్, మఠం ప్రమత్ నాథ్, గొల్లపల్లి కుమార్, 35 మంది సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేస్తున్నాం అని ఈ కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్








## కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మేలు చేసే ప్రభుత్వం.

**సిద్దిపేట పవర్:**

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ఈరోజు డిసిసి అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసం చేర్యాలలో కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ గురువన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి చంద్రయ్య ఆధ్వర్యంలో గురువన్నపేట గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు 2 లక్షల 36 వేల రూపాయల చెక్కులు పంపిణీ కీసరి స్వామి 81000 బ్రాహ్మండ్లపల్లి రమేష్ 60000ఏదుల మల్లయ్య 60000బుడిగె యాదగిరి 35000రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఆపద సమయంలో ఖర్చయిన డబ్బులు సీఎం సహాయ నిధి ద్వారా రావడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మేలు చేసే ప్రభుత్వం అని చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మంత్రివర్యులు శ్రీమతి శ్రీ కొండా సురేఖ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కీ మంజూరికి సహకరించిన మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దండు రమేష్ బుడిగె ఐలేని బుడిగె అశోక్ బుడిగె బిక్షపతి బచ్చల కొండల్ తుక్కోజి సుధాకర్ బుడిగె సుమన్ బుడిగె అనిల్ బుడిగె నరసింహులు పాల్గొన్నారు



## రాఘవ డాన్స్ అకాడమీ ఏసిపి కి ఆహ్వానం!!

**సిద్దిపేట పవర్:** గత 20 సంవత్సరాలుగా రాఘవ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ వేసవిలో కూడా సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. దాని ముగింపు కార్యక్రమ వేదికగా రాఘవ డాన్స్ అకాడమీ 20వ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 రోజున సిద్దిపేటలోని ఎన్జీవోస్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10:35 గంటలనుండి 12:35 గంటల వరకు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమ అనంతరం డాన్స్ నేర్చుకున్న ప్రతి విద్యార్థి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సిద్దిపేట A.C.P.ని కలిసి కార్యక్రమానికి సంబంధించిన వివరాలన్నీ తెలియజేసి ఈ కార్యక్రమానికి అతిథులుగా రావాలని ఈవెంట్ ఆర్గనైజర్ బైరి గిరి డాన్స్ మాస్టర్లు ప్రసాద్,సాయి తేజ్,బాబు మహారాజ్ ఆహ్వానించారు.

## పుణ్య శ్లోక లోకమాతా అహల్యా భాయ్ హోల్కర్ 300వ జయంతి.


**సిద్దిపేట పవర్:** భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన ఈరోజు పుణ్యమూర్తి, మహారాణి అహల్యాభాయి హోల్కర్ 300 వ జయంతి ఉత్సవాల సెమినార్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ హాజరైనారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు, బీజేపీ మహిళా మోర్చా నాయకులు, టౌన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## చేర్యాల రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్**
- **ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు సీపీఐ వినతి**

**సిద్దిపేట పవర్ చేర్యాల 29 మే** చేర్యాల రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఈమేరకు చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామమంలో గొల్ల కురుమల కమ్యూనిటీ భవనాల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల సానుకూలంగా స్పందించి ఈ విషయం అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి రెవెన్యూ డివిజన్ గురించి మాట్లాడుతామని హామీ ఇచ్చారు. చేర్యాలకు అభివృద్ధికి, చేర్యాల రెవెన్యూ డివిజన్, విషయంలో సానుకూలంగా ఉందని దీనికి ప్రజలు ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు రెవెన్యూ డివిజన్ కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, పరమ శేఖర్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.





## జూన్ 2వ తేదీన రాఘవ డాన్స్ అకాడమీ వార్షికోత్సవం

- **హాజరుకానున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**
- **రాఘవ డాన్స్ అకాడమీ నిర్వాహకుడు బైరి గిరి**

**సిద్దిపేట, మే 29:** రాఘవ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిబిరం ముగింపు సమావేశంతో పాటు, 20వ వార్షికోత్సవాన్ని తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండవ తేదీన నిర్వహిస్తున్నట్లు రాఘవ డాన్స్ అకాడమీ వేసవి శిక్షణా శిబిరం నిర్వాహకుడు బైరి గిరి, డాన్స్ మాస్టర్లు ప్రసాద్, సాయి తేజ తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాఘవ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 20 సంవత్సరాలుగా వేసవిలో శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం కూడా వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం సిద్దిపేటలోని ప్రెస్ క్లబ్ లో వారు మీడియాతో మాట్లాడారు. ఈ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమాన్ని రాఘవ డాన్స్ అకాడమీ 20వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ అవతరణ దినోత్సవమైన జూన్ రెండవ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలోని ఎన్జీవో కాలనీకి చెందిన సామూహిక భవనం(కమ్యూనిటీ హాల్)లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10:35 గంటల నుండి 12:35 గంటల వరకు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో 500 మంది విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులతో పాట సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖులు, డాన్స్ మాస్టర్లు, డాన్సర్లు, ప్రేక్షకుల సమక్షంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీశ్ రావు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా డాన్స్ నేర్చుకున్న ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరం ధ్రువ పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ప్రజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే వారు, నాయకులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


## కవితక్క పై అసత్యాపు ప్రచారాలు చేయడం సరికాదు.

**తెలంగాణ జాగృతి నాయకుల ఆధ్వర్యంలో ఓ పత్రిక ఎండి దిష్టిబొమ్మను దహనం**

**సిద్దిపేట మే29**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై వచ్చిన అసత్యాపు ప్రచారాలను ప్రచురించడం సరికాదని జాగృతి జిల్లా అధ్యక్షుడు గ్యాదరి గిరి అన్నారు. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఓ పత్రిక ఎండీ ఫ్లెక్సీని సిద్దిపేట జాగృతి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్తారని అసత్యపు ఆరోపణలు చేసి రాజకీయ భవిష్యత్తుపై దెబ్బతీసే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు.తెలంగాణ ఆడపడుచు కవితక్క ఎలాంటి పార్టీ మారే ఉదేశ్యం లేదని ఎల్లప్పుడూ ఎల్లప్పుడూ కేసీఆర్ బాటలోనే నడుస్తామని ఇలాంటి అసత్య ప్రచారాలు పునరావృతం కాకుండా చూడాలని మండిపడ్డారు..ఈ కార్యక్రమంలో వేణు,భిక్షపతి, కృష్ణ, సన్ని, ప్రసాద్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..







WWW.SIDDIPETPOWER.COM



## కుమార్తె పుట్టినరోజున గ్రామ పంచాయితీ సిబ్బందికి రేమాండ్స్ దుస్తుల అందజేత...

**ఆదర్శంగా నిలుస్తున్న గురిజాల గ్రామ దంపతులు**

**నర్సంపేట,మే 29,(సిద్దిపేట పవర్):**గురుజాల గ్రామం లో గత ఎన్నో సంవత్సరాల నుండి నిత్యం గ్రామానికి నిస్వార్ధంగా సేవ చేస్తున్న నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ సిబ్బందిలో ఒకరైన కడగండ్ల నర్సయ్య చిన్ని కి ఆర్టీసీ ఉద్యోగి,గ్రామ ఉద్యోగుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గొలనకొండ వేణు,చైతన్య ప్రథమ కుమార్తె గొలనకొండ సహస్ర పుట్టినరోజును పురస్కరించుకొని మే 29న గురువారం నర్సయ్య చిన్ని కి విలువైన రేమాండ్స్ దుస్తులను సహస్ర చేతుల మీదుగా "శ్రీ రామలింగేశ్వర హనుమాన్ ఆలయం" లో అందించి ఆదర్శంగా నిలిచారు. గత నాలుగు నెలల క్రితం జనవరి 30న వేణు,చైతన్య దంపతుల కుమారుడు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా గురిజాల గ్రామ పంచాయితీ సిబ్బందికీ జీవితాంతం పట్టు చీరలు, రేమాండ్స్ దుస్తులను తమ ముగ్గురు పిల్లల పుట్టిన రోజున అందించడానికి గ్రామంలో తొలి సారిగా ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అక్టోబర్ 10న తమ కనిష్ట కుమార్తె ఆరాధ్య పుట్టినరోజున కూడా మరో మహిళా పంచాయితీ సిబ్బందికి పట్టుచీర అందజేస్తామని వేణు చైతన్య,దంపతులు తెలిపారు. తమ సేవలను గుర్తించినందుకు గాను గ్రామ పంచాయితీ సిబ్బంది వేణును శాలువాతో సత్కరించారు.




## మన్సన్ పల్లి లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ

**కొండాపూర్,మే 29 (సిద్దిపేట పవర్):**

అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి వేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ నేతలు అన్నారు.గురువారం కొండాపూర్ మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచందర్ ఆధ్వర్యం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మల్లేశం ,రామచంద్రయ్య,బుచ్చయ్య,శేఖర్,నరేందర్, బందయ్య పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగం మార్చేందుకు బిజెపి కుట్రలు చేస్తుంది

- పలు గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్,ర్యాలీ.
- ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు.

**కొండాపూర్,మే 29 (సిద్దిపేట పవర్):**భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ర్యాలీ మన్సాన్పల్లి, గొల్లపల్లి,గారకుర్తి,హరిదాస్పూర్, దొబ్బకుంట,కొండాపూర్, అనంతసాగర్,మాచేపల్లి,గంగారం, సి కోనాపూర్ గ్రామలలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి,సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు గాను హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలనే డిమాండ్ను పునరుద్ఘాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,ప్రభుదాస్, మదార్,ప్రవీణ్ గౌడ్,పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడప మహానాడులో ఫుడ్ కమిటీ చైర్మన్ బీసీ జనార్దన్ రెడ్డితో కలసి భోజనాల ఏర్పాటును పర్యవేక్షించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**ఏలూరు జిల్లా,మే 29 (సిద్దిపేట పవర్):**కడప మహానాడు కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ చురుకైన పాత్ర ను పోషిస్తున్నారు.మహానాడు కార్యక్రమం రెండో రోజు సైతం తెల్లవారుజాము నుంచే తన బాధ్యతలకు హాజరై అతిథులుగా విచ్చేసిన కార్యకర్తలకు ఉదయం ఆరు గంటల నుంచి అల్పాహారం అందించే విధంగా జరిగిన ఏర్పాట్లను కార్యక్రమ ఫుడ్ కమిటీ చైర్మన్,రాష్ట్ర ఆర్ & బి శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి తో కలిసి పర్యవేక్షించారు.



# మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు ఔట్..

## మరో కమిటీ ఇన్‌కొత్త నాటకం!



- ఎల్ అండ్ టీ లేఖతో సర్కారులో కుదుపుకమిటీ పేరిట సర్కారు సెకండాఫ్ రాజకీయ డ్రామా!
- ఎన్డీఎస్ఏ నివేదిక పేరిట ఏడాదిన్నరపాటు డ్రామాలు
- నీటిని ఎత్తిపోయక పంటలను ఎండబెట్టిన సర్కారు
- తుది నివేదికతో చేతులు దులుపుకొన్న కేంద్ర సంస్థ
- అదో డొల్ల నివేదికని దిమ్మతిరిగేలా ఎల్అండ్టీ లేఖ
- ఏం చేయాల్నో.. ఎట్ల చేయాల్నో చెప్పాలని ప్రశ్న
- చేసేదిలేక పునరుద్ధరణకు సర్కారు నిపుణుల కమిటీ
- పునరుద్ధరణపై ఎన్డీఎస్ఏకే స్పష్టతలేదన్న నిపుణులు

**కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తనాటకానికి తెరలేపింది. ఎన్డీఎస్ఏ చెప్పినట్టు చేస్తామని ఏడాదిన్నరపాటు సాగదీసింది. తీరా రిపోర్ట్ వచ్చి నెల రోజులు గడిచినా ముందడుగు వేయడం లేదు. తాజాగా నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ఎదురుతిరిగింది. పరీక్షలు చేయకుండానే నివేదిక ఎలా సిద్ధం చేస్తారంటూ ఎన్డీఎస్ఏ గాలి తీసేసింది. దీంతో రిపోర్ట్ విశ్వసనీయత కోల్పోయింది. దిక్కుతోచని పరిస్థితిలో పడిన ప్రభుత్వం కొత్త డ్రామా మొదలుపెట్టింది. పునరుద్ధరణ కోసమంటూ మరో కమిటీ వేసేందుకు సిద్ధమైంది.**

**హైదరాబాద్ మే 29(సిద్దిపేట పవర్):**

'మేం ఇంజినీర్లం కాదు.. మేడిగడ్డ పునరుద్ధరణపై కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తర్వాతనే ఆలోచిస్తం. వాళ్లు సూచించినట్టే మరమ్మతులు చేస్తం. అప్పటివరకు మేం ఎవరు చెప్పినా వినదలచుకోలేదు'.. మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణపై సీఎం రేవంత్ సహా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ చెప్తున్న మాటలివి! ఇంజినీర్లు కాకపోవచ్చు గాని నాలుగు కోట్ల ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని విచక్షణతో తెలివైన, కీలక పాలసీ నిర్ణయాలు తీసుకోవాల్సిన కుర్చీలో కూర్చున్నారన్న విషయాన్ని సైతం వారు మరిచినట్టున్నారు.

ఏడాన్నరగా స్వార్థ రాజకీయాలనే తప్ప ప్రజా శ్రేయస్సును పట్టించుకున్న పాపాన పోవడం లేదు. అందుకే రెండు సీజన్లలో నీటిని ఎత్తిపోయకుండా లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండబెట్టారు. దిగువన ఆంధ్రప్రదేశ్ మరోవైపు ఢిల్లీ ప్రభుత్వం గోదావరి జలాలపై కుట్రలు పన్నుతుంటే వాటికి ఆజ్యం పోసేలా ప్రాణహిత జలాలను కిందికి వదులుతున్నారు. వానకాలం మొదలు కావడంతో మరో సంవత్సరం కూడా మేడిగడ్డ పునరుద్ధరణ అనుమానమేనని తెలుస్తున్నది. బీఆర్ఎస్ రజతోత్సవ జోష్‌ను పక్కదారి పట్టించేందుకో! మరేదైనా కారణమో గానీ ఎట్టకేలకు ఎన్డీఎస్ఏ గత నెల 24న తుది నివేదిక ఇచ్చింది.

అది ప్రభుత్వానికి చేరి నెల దాటింది. ఏడాదిన్నరపాటు శోధించిన కేంద్ర సంస్థ ఏం జరిగిందో చెప్పింది కానీ, ఏం చేయాలో చెప్పిందా?! చెప్తే ప్రభుత్వం తదుపరి ఎలాంటి చర్యలు తీసుకున్నది? అసలు మేడిగడ్డపై ఎలా ముందుకు పోవాలనే దానిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓ దిశానిర్దేశం ఉన్నదా? సర్కారు మాట దేవుడెరుగు.. కేంద్ర సంస్థ ఎన్డీఎస్ఏకైనా ఒక స్పష్టత ఉన్నదా? ఇవన్నీ డొల్ల వాదనలే! ఏడాదిన్నర పాటు కేంద్రం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న హైడ్రామాలేనని తేలిపోయింది. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మేడిపండు! పునరుద్ధరణకు ఏం చేయాలో మీరే చెప్పండంటూ బంతిని ఎల్అండ్టీ సర్కారు కోర్టులోకి నెట్టింది. దీంతో ఏం చేయాలో పాలుపోక ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సెకండాఫ్ డ్రామాకు తెరలేపింది. పునరుద్ధరణ కోసమంటూ మరో కమిటీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. ఆ ప్రతిపాదనలకు రేపోమాపో గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనున్నది. ఈ నేపథ్యంలో అసలు ఎన్డీఎస్ఏ తేల్చనిది ఏమిటి? ఇప్పుడు ఈ కొత్త కమిటీ తేల్చేదేమిటి? ఇంకెన్నాళ్లు రైతులకు నీళ్లివ్వకుండా పోలవరానికి ప్రాణహిత పరుగులపై ప్రేక్షకపాత్ర పోషిస్తారని నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

**నీటిని ఎత్తిపోయకుండా రాజకీయాలు**

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలంటే కచ్చితంగా రెండు తరాలు గడవాల్సిందే. కాంగ్రెస్ గొప్పగా చెప్పుకునే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆరు దశాబ్దాలైనా పూర్తి ఫలాలు అందించలేదు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆ ప్రాజెక్టుకు సార్థకత వచ్చింది. అలాంటిది కేవలం మూడేండ్లలోనే ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పూర్తిచేశారు. భీకర వరద కారణంగా అందులో ఒక చిన్న భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో ఒక పిల్లర్ కుంగిపోయింది. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వమైతే వెంటనే పునరుద్ధరిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం బరాజ్‌నే ఎండబెట్టింది. నీటిని ఎత్తిపోయకుండా ఆ సంఘటనను రాజకీయాలకు వాడుకుంటున్నది.

ఈ క్రమంలో రెండు సీజన్లలో ప్రాణహిత జలాలను ఎత్తిపోయక పోవడంతో రెండు యాసంగి సీజన్లలో అనేక జిల్లాల్లో లక్షలాది ఎకరాల పంటలు ఎండిపోయాయి. చెరువులను నింపే దిక్కులేక భూగర్భజలాలు పడిపోయి జనం అరిగోస పడ్డారు. విచారణ కొనసాగిస్తూనే బరాజ్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని బీఆర్ఎస్‌తో పాటు నిపుణులు సైతం ప్రభుత్వానికి సూచిస్తూనే ఉన్నా సర్కారు ససేమిరా అన్నది. అసెంబ్లీ ఎన్నికల్లో దీనిపై రాజకీయం చేసిన కేంద్రంలోని బీజేపీ ఎన్డీఎస్ఏతో ఏడాదిన్నర పాటు హైడ్రామా నడిపింది. దీన్ని అలుసుగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సంస్థ నివేదికనే తమకు పరమావధిగా అన్నట్టు వ్యవహరించగా ఎన్డీఎస్ఏ ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తూ వచ్చింది. చివరికి రాష్ట్రంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారిపోయింది. ప్రజల్లో ఎక్కడ చూసినా ఇదే ఆసక్తి నెలకొనడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హడావుడిగా ఎన్డీఎస్ఏ తుది నివేదికను బయటికి వదిలింది. కానీ బీఆర్ఎస్ సభ ముందు ఆ పాచిక పారలేదు. ఉన్న ఒక్క అస్త్రం విఫలం కావడంతో ఎన్డీఎస్ఏ చేతులెత్తేసింది.

**ఎన్ని కమిటీలు... ఇంకెంత కాలం సాగదీస్తరు?!**

ఇప్పుడు ఎన్‌డీఎస్ఏ కథ ముగిసింది. దీంతో రెండో ఎపిసోడ్‌కు కాంగ్రెస్ సర్కారు తెరలేపింది. మేడిగడ్డపై కేంద్ర జలసంఘం మాజీ చైర్మన్ ఏబీ పాండ్యా నేతృత్వంలో ఏడుగురు సభ్యుల కమిటీని వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రేపోమాపో ఆమోదం తెలపనున్నట్టు సమాచారం. ఇందులో మెంబర్ సెక్రటరీగా రామగుండం సీఈతో పాటు సభ్యులుగా గేట్ నిపుణుడు, వరంగల్ నీట్ ప్రొఫెసర్, ఎన్జీఆర్ఐ, రాక్ మెకానిక్, ఐఐటీ హైదరాబాద్, హైడ్రాలజీ నిపుణులను చేర్చింది. హడావుడి కమిటీ కావడంతో మరో ఇద్దరు ఆహ్వానిత సభ్యులంటూ 2 ఖాళీలు కూడా పెట్టింది. దీంతో మేడిగడ్డపై ఇప్పటివరకు కమిటీల సంఖ్య నాలుగుకు చేరినట్టు తెలుస్తున్నది. ఎన్డీఎస్ఏ ఒకటి కాగా జస్టిస్ ఘోష్ కమిటీ విచారణ ఓ వైపు కొనసాగుతూనే ఉన్నది.

మరోవైపు కొంతకాలం కిందట ప్రభుత్వం నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ నేతృత్వంలో సీడీవో, రామగుండం, ఆపరేషన్‌మెయింటెనెన్స్ చీఫ్ ఇంజినీర్లతో కూడిన కమిటీని వేసింది. ఆ కమిటీ విచారణ చేసి కొన్ని పనులు చేపట్టింది. కమిటీ చేపట్టిన గ్రౌటింగ్ పనుల వల్లనే అక్కడ సాంకేతికంగా ఇబ్బంది కలిగిందని, అందుకే తాము పునరుద్ధరణ చర్యలపై ఏం తేల్చలేకపోతున్నామంటూ ఎన్డీఎస్ఏ ఓ సాకు వెతుక్కున్నది. ఇలా రైతులకు సాగునీరు అందించేందుకు మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టకుండా ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేసి రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నది. ఇదే అదునుగా చంద్రబాబు, మోదీ ప్రభుత్వం గోదావరి జలాలను తన్నుకుపోతున్నా తెలంగాణకు జరుగుతున్న చారిత్రక అన్యాయాన్ని మాత్రం నిలువరించడం లేదు. తాజాగా ప్రభుత్వం వేస్తున్న కమిటీ మేడిగడ్డ పర్యటనలంటూ మళ్లీ హడావుడి మొదలుపెట్టడం, విచారణల పేరిట నోటీసులు ఇవ్వడం, జలసౌధలో భేటీలు, నివేదిక.. ఇలా మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తకుండా రేవంత్ సర్కార్ ఇంకెంత కాలయాపన చేయనున్నదో కాలమే సమాధానం చెప్పాలి.

**అయోమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం**

నిన్నటిదాకా ఎన్డీఎస్ఏను అడ్డం పెట్టుకొని మేడిగడ్డపై రాజకీయం నడిపిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అయోమయంలో పడింది. రాజకీయంగా తమనేదో గట్టున పడేస్తుందనుకున్న ఎన్డీఎస్ఏ ఇచ్చిన తుది నివేదిక అంతా డొల్ల అని తేలడంతో ప్రభుత్వ పెద్దలకు ఏమీ తోచలేదు. ఈ సమయంలోనే ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్అండ్టీ లేఖ రూపంలో బాంబు పేల్చింది. 'నివేదికలో ఏమున్నది? కనీసం టెస్టులు చేయకుండానే నిర్మాణ, నాణ్యత లోపాలున్నాయని ఎలా తేలుస్తారు?' అని సూటిగా ప్రశ్నించడంతో సర్కారుకు దిమ్మతిరిగి పోయింది. ముఖ్యంగా ఇన్నాళ్లూ ఆ నివేదిక ఆధారంగానే మేడిగడ్డను పునరుద్ధరిస్తామంటూ చెప్తూ వచ్చిన ప్రభుత్వానికి అసలు ఆ దిశగా కార్యాచరణ లేకపోవడం గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. 'బరాజ్ పునరుద్ధరణకు మేమేం చేయాలి? ఎలా చేయాలి? ఎంత పరిమాణంలో చేయాలి? అనే రోడ్‌మ్యాప్ ఇవ్వాలి' అంటూ బంతిని ఎల్అండ్టీ సంస్థ ప్రభుత్వ కోర్టులోకి నెట్టేసింది. తామేదో రాజకీయంగా కాలయాపన చేయాలనుకుంటే చివరికి అది తమ మెడకే చుట్టుకుంటున్నదని ఆందోళన చెందిన ప్రభుత్వం హడావుడిగా మరో కమిటీని తెరపైకి తెచ్చింది.

## ప్రైవేట్ స్కూల్ లలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- అనుమతిలేని స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి
- టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్

రంగారెడ్డి జిల్లా మే 29(సిద్దిపేట పవర్ ):టిఎస్ఎస్ఓ రంగారెడ్డి జిల్లా ఆరంఘర్ కార్యాలయం సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, బట్టలు, పెన్నులను విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్న సమయంలో విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తారు. వాటిపై చర్యలు తీసుకునే విధంగా దానిపైన వెంటనే టాక్స్ ఫోర్స్ వేసి ప్రవేట్ స్కూల్ లను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని పేద మధ్య తరగతి ప్రజలను మభ్య పెట్టి లక్షల రూపాయలు ఫీజులను దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టీఎస్ఎస్ఓ రాష్ట కోఆర్డినేటర్ కర్రే సుదర్శన్, టీఎస్ఎస్ఓ రాష్ట సోషల్ మీడియా ఇంచార్జి మీసాల వర్షిత్, టీఎస్ఎస్ఓ రాష్ట నాయకులు సుధాకర్ సంపత్, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి,పాలమూరు జిల్లాకు ట్రిబుల్ ఐటీ మంజూరు

**ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో విడుదల**




**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 29(సిద్దిపేట పవర్ ):**ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్నత విద్యను అందించేందుకు ట్రిబుల్ ఐటీ కావాలని ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు తూడి మేఘ వాకిటి శ్రీహరి, అన్నం శ్రీనివాసరెడ్డి జి మధుసూదన్ రెడ్డి రెడ్డి పర్ణికరెడ్డిల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రిబుల్ ఐటీ ని మంజూరు చేస్తూ జీవోను విడుదల చేశారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు పాలమూరులోనే విద్యాబోధన అందించే విధంగా ఉమ్మడి పాలమూరు జిల్లా జాతీయ రహదారి పక్కన దివిటిపల్లి దగ్గర ట్రిబుల్ ఐటీ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేస్తూ గురువారం జీవో ఎంఎస్ 24 ను జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రిబుల్ ఐటీ మంజూరుకి సహకరించిన రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ కు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ట్రిబుల్ ఐటీ నిర్మాణం చేపడితే ఉన్నత విద్యను అభ్యసించే నిరుపేద విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

## మే 31న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో శిష్టకరణం ఫౌండేషన్

**విశాఖపట్నం,మే 29(సిద్దిపేట పవర్):**

శిష్టకరణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఆ విద్యా సంవత్సరంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అవార్డును అందించే కార్యక్రమాన్ని మే 31వ తేదీ శనివారం నగరంలోని ప్రేమ సమాజం లో నిర్వహించనున్నారు. ప్రతిభా పురస్కారం అందుకో నున్న విద్యార్థులు జాబితాను విశ్వ భారత్ న్యూస్ ఛానల్ మరియు విశ్వ భవిష్యత్ తెలుగు దినపత్రిక చైర్మన్ బలివాడ రమేష్ పట్నాయక్ చేతుల మీదుగా ఈరోజు విడుదల చేశారు. విద్యార్థుల్లోని ప్రతిభను ప్రారంభ దశలో ప్రోత్సహించిన వాళ్లే నిజమైన మార్గదర్శకులని,ఈ ప్రోత్సాహం చిరు సత్కారం భవిష్యత్తులో విద్యార్థులు వారు సాధించబోయే ఉన్నత ఉద్యోగాలకు నాంది వాచకం అని ఈ సందర్భంగా విశ్వభారత్ సీఈవో బలివాడ రమేష్ పట్నాయక్ ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న శిష్టకరణం ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. ఆంధ్రరాష్ట్ర నలుమూలల అన్ని జిల్లాల నుండి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన 100 మంది విద్యార్థులను ఈ సంవత్సరం శిష్టకరణం యువత ప్రతిభా పురస్కారాలు పేరిట అవార్డు అందజేస్తున్నామని, శిష్టకరణం ఫౌండేషన్,చైర్మన్ నాగరాజు పట్నాయక్ వ్యవస్థాపక అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్ పత్రికా ప్రకటన లోతెలియజేశారు.



## చేర్యాల మండల్ ఆకునూర్ గ్రామంలోయాదవ సంఘం,ప్రారంభోత్సవం

**కురుమ సంఘం నిర్మాణ భూమి పూజ**

**చేర్యాల మే 29(సిద్దిపేట పవర్):**

హాజరైన ముఖ్య అతిథులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య మద్దూర్,దూల్ మిట్ట ఉమ్మడి మండల జడ్పిటిసి రాష్ట్ర టిపిసిసి కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్మురవి యూత్ కాంగ్రెస్ వివిధ మండలాల అధ్యక్షులుకాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు

